# పత్రికా ప్రకటన

తేది: 03.03.2018

## విజయవాడ ట్రాఫిక్ పోలీస్ వారిచే ఆటో డ్రైవర్స్‌కు మరియు యూనియన్ వారికి అవగాహనా సదస్సు

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు, జాయింట్ కమీషనర్ శ్రీ క్రాంతీ రాణా ఐపిఎస్ గార్ల ఆదేశాల మేరకు ట్రాఫిక్ అడిషనల్ డిసిపిలు శ్రీ రామ్ ప్రసాద్, శ్రీ నాగరాజు గార్ల పర్యవేక్షణలో కె.ఎస్ వ్యాస్ కాంప్లెక్స్ హాలులో ది.03.03.2018వ తేది మధ్యహాన్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విజయవాడ నగరంలో ఆటో డ్రైవర్స్‌కు మరియు ఆటో యూనియన్ వారికి ట్రాఫిక్ నిబందనలు మరియు రోడ్డు భద్రతపై అవాగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపిలు శ్రీ టి.మురళీకృష్ణ, శ్రీ డి.శ్రావణ్ కుమార్ శ్రీ ఎమ్.రమేష్ గార్లు నిర్వహించిన అవగాహనా సదస్సులో విజయవాడ నగరంలో నడుపుచున్న ఆటో డ్రైవర్‌లకు మరియు యూనియన్ వారికి కొన్ని సూచనలు తెలియ జేశారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ రాదని, స్కూలు పిల్లలను ఆటోలో ఎక్కించు నప్పుడు పరిమీతికి మించి ఎక్కించ రాదని, వాహనాలను నడుపు నప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఆర్.సి, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, పరిమిట్ కలిగి ఉండాలని, మద్యసేవించి వాహనాలను నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని, డ్రైవర్ ప్రక్కన ప్రయాణికులను ఎక్కించుకుని డ్రైవ్ చేయరాదని ట్రాఫిక్ నియమాలు విధిగా పాటించాలని తెలిపారు.

అమరావతి రాజదానిలో విజయవాడ నగరానికి ప్రదానంగా వచ్చు ప్రయాణికుల పట్ల గౌరవంగా మరియు భాద్యతగా వ్యవహరించి ఆటో డ్రైవర్లు ఒక ప్రత్యేకమైన గుర్తింపువచ్చేలే ఆదర్శంగా నిలవాలని సూచించారు.

-- xx --